




# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY








PUBLISHED FROM KURNOOL | ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి | శుక్రవారం 15-12-2023 | సంపుటి : 06 | సంచిక : 95 | పేజీలు : 8 | వెల : రూ 3-00


## ప్రతిపక్షా వైఫల్యాలే మా విజయానికి పునాది

**సొంత నియోజకవర్గంలో నీరుకూడా అందించలేని బాబు**
**డిపాజిట్లే దక్కించుకోలేని పవన్ నాకు పోటీయా...**
**ప్రతిపక్షాలపై విరుచుకుపడ్డ సిఎం జగన్**




శ్రీకాకుళం జిల్లా: ( విభారె) ఉద్దానంలో కిడ్నీ బాధితుల సమస్య ఒక్కరోజులో వచ్చింది కాదని.. గత పాలకుల హయాంలోనూ ఈ సమస్య ఉందని.. పేదల ప్రాణాలంటే చంద్రబాబుకు లెక్కే లేదని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు.కుప్పం నియోజవర్గానికి కూడా నీరు అందించలేదని, సొంత నియోజకవర్గాన్ని కూడా పట్టించుకోని చంద్రబాబుకు ఉత్తరాంధ్ర మీద ఏం ప్రేమ ఉంటుందంటూ సీఎం దుయ్యబట్టారు. శ్రీకాకుళం జిల్లా పలాసలో రూ.85 కోట్ల వ్యయంతో నిర్మించిన డాక్టర్ వైఎస్సార్ కిడ్నీ రీసెర్చ్ సెంటర్-200 పడకల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను సీఎం జగన్.. గురువారం ప్రారంభించారు. అలాగే రూ.700 కోట్ల వ్యయంతో నిర్మించిన వైఎస్సార్ సుజలధార ప్రాజెక్టును ప్రారంభించి, జాతికి అంకితం చేశారు.ఈ సందర్భంగా పలాస బహిరంగ సభలో సీఎం మాట్లాడుతూ, "ఎన్నికలు వచ్చే సరికి ఎత్తులు, పొత్తులు, చిత్తులు మీద చంద్రబాబు ఆధారపడతారు. తెలంగాణలో తన దత్తపుత్రుడిని పోటీలో పెట్టారు. నాన్ లోకల్ ప్యాకేజీ స్టార్.. బాబు ఇంకో పార్టనర్. ఆంధ్రా పాలకులకు చుక్కలు చూపిస్తానని తెలంగాణలో డైలాగులు కొడతాడు. తెలంగాణలో ఆంధ్రా ప్రజలకు వ్యతిరేకంగా మాట్లాడిన దత్తపుత్రుడికి డిపాజిట్లు కూడా రాలేదు. ఉత్తరాంధ్రకు చంద్రబాబు, దత్తపుత్రుడు చేయని ద్రోహం లేదు. ఇండిపెండెంట్‌గా నిలబడిన చెల్లెమ్మ బర్రెలక్కకు వచ్చిన ఓట్లు కూడా దత్తపుత్రుడికి రాలేదు" అని సీఎం ఎద్దేవా చేశారు."విశాఖను పరిపాలన రాజధాని చేస్తామంటే అడ్డుకుంటున్నారు. విశాఖకు సీఎం వచ్చి ఉంటానంటే చంద్రబాబు, అనుంగు శిష్యులు ఏడుస్తున్నారు. నాన్ లోకల్స్ పక్క రాష్ట్రంలో ఉండి మన రాష్ట్రంలో ఏం చేయాలో నిర్ణయిస్తామంటారు" అంటూ సీఎం ధ్వజమెత్తారు."ఉద్దానం అంటే ఉద్యానవనం అని అర్థం. ఉద్దానం ప్రజల బాధను పాదయాత్రలో చూశాను. ఇచ్చిన మాట ప్రకారం కిడ్నీ రీసెర్చ్ సెంటర్ తీసుకువచ్చాం. ఉద్దానం సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చాం. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నెరవేర్చాం. దాదాపు రూ.85కోట్లతో నిర్మాణాలు చేపట్టాం. సురక్షిత మంచి నీటి కోసం రూ.700కోట్లు ఖర్చు చేస్తున్నాం. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు కిడ్నీ రీసెర్చ్, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ద్వారా అత్యున్నత ప్రమాణాలతో వైద్యసేవలు అందిస్తున్నాం. కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ చేసే వ్యవస్థను కూడా అందుబాటులోకి తెస్తాం" అని సీఎం పేర్కొన్నాం.కిడ్నీ వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించేందుకు జిల్లాలోని ఏడు మండలాల్లో స్క్రీనింగ్ పరీక్షలు చేయిస్తున్నాం. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ఉచితంగా మందులు అందిస్తున్నాం. విలేజ్ క్లినిక్, ఆరోగ్య సురక్ష ద్వారా పేదలకు అండగా ఉన్నామని సీఎం అన్నారు.పేదవాడిని ఎలా ఆదుకోవాలి, పేదవాడికి ఎలా తోడుగా ఉండాలి, పేదరికం నుంచి ఎలా లాగాలి, ఎలా బతుకులు మార్చాలని అనే తాపత్రయం మీ బిడ్డకు మాత్రమే ఉంది. తేడా ఇదీ అని గమనించాలి.ఈ చంద్రబాబు నాయుడు గారికి పేదల ప్రాణాలంటే లెక్కే లేదు.తన సొంత నియోజకవర్గం కుప్పానికి గతంలో ఎప్పుడూ కూడా నీరిచ్చిన చరిత్రే లేదు.కుప్పానికి నీళ్లు ఇవ్వాలన్నా కూడా మళ్లీ అది జరిగేది మీ బిడ్డ ముఖ్యమంత్రి అయిన తర్వాతనే.మరి సొంత నియోజకవర్గం, తనను ఎమ్మెల్యేగా గెలిపించిన నియోజకవర్గాన్నే పట్టించుకోని ఈ వ్యక్తికి ఉత్తరాంధ్రపై ఏం ప్రేమ ఉంటుంది?ఉద్దానం మీద ఏం మమకారం ఉంటుంది ఆలోచన చేయాలి.ఇలా ఏ ఒక్కరి మీద కూడా మానవత్వం గానీ, మమకారం గానీ చూపించని ఈ చంద్రబాబు.45 సంవత్సరాలు తన రాజకీయ జీవితం తర్వాత కూడా మూడు సార్లు తాను ముఖ్యమంత్రిగా పరిపాలన చేసిన తర్వాత కూడా తన వల్ల ఈ మంచి జరిగింది ప్రజలకు అని చెప్పి చెప్పుకొనే దానికి ఒక్క మంచిపనీ లేదు.తన హయాంలో ఈ మంచి స్కీమ్ చేశాను, ఈ మంచి స్కీమ్‌తీసుకురావడం వల్ల ప్రజలకు మంచి జరిగింది అని చెప్పుకొనే దానికి ఒక్క స్కీమ్ కూడా లేని పరిస్థితి.తాను మాట ఇస్తే ఆ మాట మీద తాను నిలబడ్డాడని, మాట కోసం ఎందాకైనా పోయాడని, నిలబెట్టుకున్నాడని కనీసం చెప్పుకొనేందుకు ఒక్క విషయం అయినా లేదు.ఇలాంటాయన ఎన్నికలు వచ్చే సరికే పొత్తుల మీద, ఎత్తుల మీద, జిత్తుల మీద, కుయుక్తుల మీద తాను ఆధారపడతాడు.

## నన్ను దెబ్బ కొట్టాలని కుప్పం ప్రజలను అనేక ఇబ్బందులు పెట్టారు

**అంతిమంగా ధర్మమే గెలుస్తుంది...**
**కార్యకర్తల త్యాగాలు మరిచిపోను:- చంద్రబాబు నాయుడు**
**టీడీపీ కేంద్ర కార్యాలయంలో చంద్రబాబును కలిసిన కుప్పం నియోజకవర్గ పార్టీ నేతలు, కార్యకర్తలు**

అమరావతి( విభారె) ,కుప్పం నియోజకవర్గంలో వైసీపీ ప్రభుత్వం వల్ల గతంలో ఎన్నడూ లేని విధంగా అశాంతి, హింస, రాజకీయ వేధింపులు తలెత్తాయని టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. నన్ను ఇబ్బంది పెట్టేందుకు, తెలుగు దేశం పార్టీ నేతలను భయపెట్టేందుకు ప్రజలు, కార్యకర్తలపై అనేక అక్రమ కేసులు పెట్టారని...అరెస్టులు చేసి జైలుకు పంపారని చంద్రబాబు అన్నారు. ఎన్ని సవాళ్లు ఎదురైనా అదరక బెదరక పార్టీ నేతలు, కార్యకర్తలు నిలబడ్డారని...వారిని ఎప్పటికీ గుర్తుపెట్టుకుంటానని అన్నారు. ప్రశాంతమైన కుప్పంలో వికృత రాజకీయాలతో ప్రజలను కూడా ఇబ్బందులు పెట్టారని చంద్రబాబు అన్నారు. తన పర్యటనకు వచ్చిన కార్యకర్తలు, ప్రజలపైనా కేసులు పెట్టి వేధించారని... 35 ఏళ్లుగా కుప్పం నుంచి ఎమ్మెల్యేగా ఉన్నా....ఎప్పుడూ ఇలాంటి పరిస్థితి లేదని చంద్రబాబు అన్నారు. తన అక్రమ అరెస్టు సమయంలో మద్దతుగా నిలిచిన నియోజకవర్గ ప్రజలకు చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. కుప్పం నియోజవకర్గం నుంచి వచ్చిన పార్టీ నేతలు, కార్యకర్తలతో చంద్రబాబు కొద్ది సేపు ముచ్చటించారు. చంద్రబాబు అక్రమ అరెస్టుపై నిరసన కార్యక్రమాలకు దిగినవారిపైనా తప్పుడు కేసులు పెట్టారని ఈ సందర్భంగా నాయకులు చెప్పారు. అధినేత కోసం ఎన్ని కేసులు, ఇబ్బందులు అయినా ఎదుర్కొనేందుకు తాము



సిద్దంగా ఉన్నామని చెప్పారు. నియోజకవర్గంలో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ, ఓటర్ వెరిఫికేషన్ వంటి పార్టీ కార్యక్రమాల నిర్వహణ అంశాలను నేతలు చంద్రబాబు నాయుడుకు వివరించారు. వచ్చే ఎన్నికల్లో లక్ష మెజారిటీతో గెలిపించుకుంటామని కుప్పం నేతలు చంద్రబాబుకు తెలిపారు. సమావేశంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, పిఎస్ మునిరత్నం, డాక్టర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మార్చిలోనే ఏపీ టెన్త్, ఇంటర్ పరీక్షలు: మంత్రి బొత్స



విజయవాడ: ( విభారె) ఆంధ్రప్రదేశ్‌లో పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల షెడ్యూల్‌ను ప్రకటించింది విద్యాశాఖ. ఏప్రిల్‌లో ఎన్నికల కారణంగా విద్యార్థులకు ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో ఇంటర్‌తో పాటు పదో తరగతి పరీక్షలనూ మార్చిలోనే నిర్వహించనున్నట్లు విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు.గురువారం మధ్యాహ్నం ఆయన విజయవాడలో పరీక్షల షెడ్యూల్ విడుదల చేశారు."సాధారణ ఎన్నికలు ఏప్రిల్‌లో ఉండనున్నాయి. టెన్త్, ఇంటర్ విద్యార్థులు కలిపి 16 లక్షల మంది(టెన్త్‌లో 6 లక్షలు, ఇంటర్లో 10 లక్షలు) మంది పరీక్షలు రాయబోతున్నారు. అందుకే విద్యార్థులకు ఇబ్బంది కలగకూడదనే మార్చిలోనే పదో తరగతి పరీక్షలు నిర్వహించాలని నిర్ణయించాం. మార్చి 18వ తేదీ నుంచి 30వ తేదీ వరకు పదో తరగతి పరీక్షలు జరుగుతాయి. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12గం.45ని. వరకు పరీక్షల సమయంగా నిర్ణయించాం.మార్చ్ 18న ఫస్ట్ లాంగ్వేజ్ పేపర్-1మార్చ్ 19 న సెకండ్ లాంగ్వేజ్20 న ఇంగ్లీష్, 22 తేదీ లెక్కలు, 23 న ఫిజికల్ సైన్స్, 26 న బయాలజీ, 27 న సోషల్ స్టడీస్ పరీక్షలు28 న మొదటి లాంగ్వేజ్ పేపర్-2 (కాంపోజిట్ కోర్సు)/ ఓఎస్ ఎస్ ఇ మెయిన్ లాంగ్వేహ్ పేపర్ -130 న ఓఎస్ఎస్ ఇ మెయిన్ లాంగ్వేజ్ పేపర్ -2 ( సంస్కృతం, అరబిక్,పర్షియన్), వొకేషనల్ కోర్సు పరీక్షఏడు సబ్జెక్ట్ లకే టెన్త్ పరీక్షలు నిర్వహణ..అలాగే మార్చి 1 నుంచి 15వ తేదీ వరకు ఇంటర్ పరీక్షలు ఉంటాయి. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్ పరీక్షలు జరగనున్నాయి. విద్యార్థులందరూ పాసై 100 శాతం సక్సెస్ సాధించాలని ఆశిస్తున్నాం" అని మంత్రి బొత్స అన్నారు.ఇంటర్ ఫస్టియర్ షెడ్యూల్‌మార్చ్ 1 న సెకండ్ లాంగ్వేజ్ -1,మార్చ్ 4 న ఇంగ్లీష్ పేపర్ -1,6 న లెక్కలు పేపర్ 1 ం, బోటనీ -1, సివిక్స్-1 ,9 న లెక్కలు పేపర్ 1ః, జువాలజీ-1, హిస్టరీ-1,12 న ఫిజిక్స్ -1, ఎకనామిక్స్ -114 న కెమిస్ట్రీ-1, కామర్స్-1,సోషయాలజీ-1,ఫైన్ ఆర్ట్స్,మ్యూజిక్ -116 న పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్-1, లాజిక్ పేపర్ -1, బ్రిడ్జి కోర్సు లెక్కలు-1 ( బైపిసికి)మార్చ్ 19 న మోడర్న్ లాంగ్వేజ్- 4, జాగ్రఫీ-1ఇంటర్ సెకండియర్ షెడ్యూల్‌మార్చ్ 2 న సెకండ్ లాంగ్వేజ్ -2,మార్చ్ 5 న ఇంగ్లీష్ పేపర్ -2,7 న లెక్కలు పేపర్ 2 ం, బోటనీ -2, సివిక్స్-2 ,11న లెక్కలు పేపర్ 2ః, జువాలజీ-2, హిస్టరీ-2,13న ఫిజిక్స్ -2, ఎకనామిక్స్ -215 న కెమిస్ట్రీ-2, కామర్స్-2,సోషయాలజీ-2,ఫైన్ ఆర్ట్స్,మ్యూజిక్ పేపర్-2మార్చ్ 18 న పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్-2, లాజిక్ పేపర్ -2, బ్రిడ్జి కోర్సు లెక్కలు-2 ( బైపిసికి)మార్చ్ 20న మోడర్న్ లాంగ్వేజ్- 2, జాగ్రఫీ- 2

## పార్లమెంట్ ఉభయసభల్లో గందరగోళం



హైదరాబాద్:( విభారె) పార్లమెంట్ ఉభయసభల్లో గందరగోళం నెలకొంది. లోక్‌సభ భద్రతా వైఫల్యంపై ప్రతిపక్ష ఎంపిలు నిరసన వ్యక్తం చేశారు. కలర్‌స్మోక్ ఘటనపై విపక్షాలు ఆందోళన చేపట్టాయి. లోక్‌సభకు హోంమంత్రి అమిత్ షా రావాలని డిమాండ్ చేశారు.రాజ్యసభలోని పోడియం దగ్గరికి టిఎంసి ఎంపి ఒబ్రయిన్ దూసుకెళ్లి నినాదాలు చేశారు. టిఎంసి పక్షనేత ఒబ్రయిన్‌పై సస్పెన్షన్ వేటు పడింది. విపక్షాల ఆందోళనతో రాజ్యసభ వాయిదా పడింది.కలర్‌స్మోక్ ఘటన విషయంలో పార్లమెంట్ భద్రతా సిబ్బందిపై కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంది. పార్లమెంట్‌లో భద్రతా వైఫల్యానికి కారణమైన 8 మంది భద్రతా సిబ్బందిపై సస్పెన్షన్ వేటు పడింది.

## స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నిక

**సాదరంగా ఆహ్వానించి సీట్లో కూర్చోబెట్టిన సభ్యులు**
**ప్రజా సమస్యలపై చర్చకు స్పీకర్ ప్రాధాన్యం ఇవ్వాలని ఆకాంక్ష**
**అభినందిస్తూ సిఎం రేవంత్, భట్టి, శ్రీధర్ బాబు,కెటిఆర్ ల ప్రసంగం**

హైదరాబాద్,డిసెంబర్14(( విభారె) తెలంగాణ అసెంబ్లీ స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. గురువారం అసెంబ్లీ లో స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ కుమార్ పేరును ప్రోటెం స్పీకర్ అక్బరుద్దీ ఓవైసీ అధికారికంగా ప్రకటించారు. అనంతరం ఆయన స్పీకర్ స్థానంలో ఆశీనులయ్యారు. స్పీకర్‌గా ఎన్నికైన గడ్డం ప్రసాద్‌ను సీఎం రేవంత్ రెడ్డి , మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రతిపక్ష నేతలు సాదరంగా ఆహ్వానించి కూర్చో బెట్టారు. అనంతరం అభినంద నలు తెలిపారు. అనంతరం వరుసగా ఎమ్మెల్యేలు స్పీకర్ చైర్ వద్దకు వచ్చి ప్రసాద్ కుమార్‌కు అభినందనలు తెలియజేశారు. అనంతరం స్పీకర్‌కు ధన్యవా దాల తీర్మానంపై సభ్యులు మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన్ను సీఎం రేవంత్ రెడ్డి,



డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పీకర్ కుర్చీలో కూర్చోబెట్టి పుష్పగుచ్ఛం అందించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు అంతా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ శాసనసభాపతిగా ఎన్నికైన తొలి దళిత నేతగా గడ్డం ప్రసాద్ కుమార్ చరిత్ర సృష్టించారు. స్పీకర్ పదవికి ప్రసాద్ కుమార్ ఒక్కరే నామినేషన్ దాఖలు చేయడం, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ సహా మజ్లిస్, సీపీఐ ఎమ్మెల్యేలు మద్దతు తెలపడంతో ఆయన ఎన్నిక ఏకగ్రీవమైంది.అంతకుముందు పలువురు ఎమ్మెల్యేలతో ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఒవైసీ ప్రమాణ స్వీకారం చేయించారు. కాంగ్రెస్ నుంచి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. ఆ తర్వాత బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, పద్మారావు, పాడి కౌశిక్ రెడ్డి, పల్లా రాజేశ్వర రెడ్డి ప్రమాణం చేశారు. సభ్యుల ప్రమాణ స్వీకారం అనంతరం స్పీకర్ ఎన్నికను ప్రొటెం స్పీకర్ అధికారికంగా ప్రకటించారు.స్పీకర్ ఎన్నిక అనంతరం సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారు.

## కోలుకున్న మాజీ సిఎం కెసిఆర్

**నేడు యశోదా నుంచి డిశ్చార్జ్**
**నందినగర్ ఇంటికి వెళ్లేందుకు నిర్ణయం**



హైదరాబాద్,డిసెంబర్14( విభారె) తుంటి ఎముక గాయం తో సోమాజిగూడ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ శుక్రవారండిశ్చార్జ్ కానున్నారు. ఆయన ఆస్పత్రి నుంచి నేరుగాబంజారాహిల్స్ నందినగర్ లోని నివాసానికి వెళ్లనున్నట్లు సమాచారం. ఈ మేరకు వైద్యులు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిసింది. ఎర్రవల్లి నివాసంలోని బాత్‌రూంలో జారిపడడంతో కెసిఆర్ ఎడమ తుంటికి తీవ్ర గాయమైన సంగతి తెలిసిందే. సోమాజిగూడలోని యశోద ఆస్పత్రి వైద్యులు ఆయనకు శుక్రవారం రాత్రి తుంటి మార్పిడి శస్త్రచికిత్స చేశారు. ప్రస్తుతం కెసిఆర్ ఆస్పత్రిలోనే ఉంటూ కోలుకుంటున్నారు. సుమారు 6 రోజులుగా యశోద ఆస్పత్రిలోనే చికిత్స పొందుతున్న కేసీఆర్ ఆరోగ్యం కాస్త కుదుట పడటంతో ఆస్పత్రి వర్గాలు ఇంటికి వెల్లడానికి అనుమతి ఇచ్చినట్లు సమాచారం. అయితే ఇప్పుడు కేసీఆర్ ఆరోగ్యం బాగానే ఉందని, భయపడాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు

# సంపాదకీయం

శుక్రవారం 15-12-2023

## పార్లమెంట్ ఎంత భద్రం...

సరిగ్గా 22 ఏళ్ల క్రితం. డిసెంబర్ 13. ఉదయం 11.40 నిముషాల సమయం. పార్లమెంట్ హౌజ్ కాంప్లెక్స్‌లోకి ఓ అంబాసిడర్ కార్ దూసుకొచ్చింది. ఆ కార్‌కి రెడ్ లైట్ బిగించి ఉంది. అంతే కాదు. హోమ్ మినిస్ట్రీ స్టికర్ కూడా ఉంది. అందులో ఐదుగురు ఉగ్రవాదులున్నారు. ఆ స్టికర్‌ని ఫోర్జరీ చేసి అతికించారు. పార్లమెంట్ బిల్డింగ్ గేట్ నంబర్ 12 వైపుగా దూసుకెళ్తున్న కార్‌ని చూసి పార్లమెంట్ సభ్యులు అనుమానం వ్యక్తం చేశారు. సరిగ్గా అదే సమయంలో కార్‌ని చాలా వేగంగా వెనక్కి తిప్పారు. అది కాస్తా అప్పటి ఉపరాష్ట్రపతి కృష్ణ కాంత్ వెహికిల్‌ని బలంగా ఢీకొట్టింది. అప్పుడే ఉగ్రవాదులు కార్‌లో నుంచి దిగి కాల్పులకు తెగబడ్డారు. వెంటనే పార్లమెంట్ సెక్యూరిటీ అప్రమత్తమైంది. సెక్యూరిటీ అలారం మోగింది. బిల్డింగ్ గేట్స్ అన్నీ మూసేశారు. ఈ ఘటన జరిగిన సమయంలో పార్లమెంట్ లోపల దాదాపు 100 మంది మంత్రులు, ఎంపీలున్నారు. దాదాపు అరగంట పాటు సెక్యూరిటీ సిబ్బందికి ఉగ్రవాదులకు మధ్య కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో మొత్తం 5గురు ఉగ్రవాదులూ ప్రాణాలు కోల్పోయారు. వాళ్లతో పాటు 8 మంది సెక్యూరిటీ సిబ్బందితో పాటు ఓ గార్డెనర్ బలి అయ్యారు. 15 మంది గాయపడ్డారు. ఆ సమయంలో ఎల్‌కే అద్వాణి హోం మంత్రిగా ఉన్నారు. పాకిస్థాన్‌కి చెందిన లష్కరే తోయిబా, జైషే మహమ్మద్ సంస్థలకు చెందిన ఉగ్రవాదులు ఈ దాడులకు పాల్పడ్డారు. ఆ ఐదుగురు ఉగ్రవాదులూ పాకిస్థాన్‌కి చెందిన వాళ్లేనని, భారత్‌తో కొంత మందితో వాళ్లకు సంబంధాలున్నాయని ?అద్వాణి అప్పట్లో ప్రకటించారు. ఈ ఘటన అప్పుడు మొత్తం దేశాన్ని ఉలిక్కిపడేలా చేసింది. ఈ ఘటన జరిగిన కొద్ది రోజుల్లోనే ఢిల్లీ పోలీస్ స్పెషల్ సెల్ ఈ ఘటనతో సంబంధం ఉన్న నలుగురుని అరెస్ట్ చేసింది. వాళ్లలో జమ్ముకశ్మీర్ లిబరేషన్ ఫ్రంట్ మిలిటెంట్ మహమ్మద్ అఫ్జల్ గురుతో పాటు షౌకత్ హుసేన్ గురు, షౌకత్ భార్య అఫ్సన్ గురు, అరబిక్ యూనివర్సిటీకి చెందిన లెక్చరర్ జిలానీ ఉన్నారు. వీళ్లో ఒక్క అఫ్సన్‌కి తప్ప మిగతా ముగ్గురికీ మరణశిక్ష విధించారు. 2003లో గిలానీ నిర్దోషిగా విడుదలయ్యాడు. 2005లో సుప్రీంకోర్టు కీలక తీర్పునిచ్చింది. షౌకత్ హుసేన్ గురు ఉరిశిక్షని రద్దు చేసి పదేళ్ల జైలు శిక్ష విధించింది. అఫ్జల్ గురుకి మాత్రం ఎలాంటి మినహాయింపులు ఇవ్వలేదు. 2006 సెప్టెంబర్ 26న అఫ్జల్‌కి ఉరిశిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది. 2013 ఫిబ్రవరి 9న ఉరి తీశారు. ఇది జరిగిన 22 ఏళ్లు పూర్తైన రోజే మరోసారి పార్లమెంట్‌లో భద్రతా వైఫల్యం బయటపడడం సంచలనం సృష్టించింది. అంత భద్రతను దాటుకుని లోక్‌సభలోకి ఇద్దరు ఆగంతకులు ఎలా దూసుకొచ్చారన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మధ్యాహ్నం జీరో అవర్ జరిగే సమయంలో ఈ ఘటన జరిగింది. గ్యాస్ క్యానిస్టర్స్‌తో ఇద్దరు వ్యక్తులు విజిటర్స్ గ్యాలరీలో నుంచి సభలోకి దూసుకొచ్చారు. మైసూరుకి చెందిన సాగర్ శర్మ, మనోరంజన్ సభలోకి వచ్చినట్టు గుర్తించారు. పార్లమెంట్ బయట నీలం, అమోల్ శిందే అనే మరో ఇద్దరు వ్యక్తులు నినాదాలు చేశారు. ఇవాళ్టి దాడిని నిషేధిత సిక్ ఫర్ జస్టిస్ అనే సంస్థ చేసిందా అనే అనుమానాలు వస్తున్నాయి. గత కొద్ది రోజుల క్రితమే సిక్ ఫర్ జస్టిస్ నేత, ఖలిస్తాన్ ఉగ్రవాది గురుపత్వంత్ సింగ్ పన్నూ ఓ వీడియో విడుదల చేశారు. 2001 డిసెంబర్ 13వ తేదీన పార్లమెంట్ పై దాడి జరిగింది. ఇప్పుడు కూడా అదే రోజు లేదా అంతకు ముందే మేం దాడి చేస్తామన్నది ఆ వీడియో సారాంశం. తనను హత్య చేయడానికి భారతదేశ భద్రతా సంస్థలు కుట్ర పన్నాయని దానికి నిరసనగా పార్లమెంట్ పై దాడి చేస్తామని చెప్పారు. గురుపత్వంత్ సింగ్ పన్నూ హత్యకు కుట్ర జరిగిందని దాన్ని అడ్డుకున్నట్లు అమెరికా నిఘా సంస్థలు చెప్పినట్లు వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఇవాళ్టి దాడి ఖలిస్తాన్ ఉగ్రవాదుల పనేనా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. సరిగ్గా పార్లమెంట్ పై 22 ఏళ్ల క్రితం జరిగిన దాడి రోజే దాడి జరగడం, ఇలా దాడి చేస్తామని గురపత్వంత్ సింగ్ పన్నూ బెదిరింపు వీడియోను విడుదల చేయడం అన్నట్లుగానే పార్లమెంట్ లో ఇద్దరు అగంతకులు ప్రవేశించి ప్రేక్షకుల గ్యాలరీ నుండి పార్లమెంట్ లో దూకడం వంటి సంఘటనలు అందరినీ విస్మయపరుస్తున్నాయి. ఎల్లో కలర్ గ్యాస్ ను పార్లమెంట్ లో స్ప్రే చేస్తూ, నినాదాలు చేయడం భద్రతా సంస్థల నిఘా వైఫల్యాన్ని చాటి చెబుతున్నాయి. ఖలిస్తాన్ ఉగ్రవాది హెచ్చరికల నేపథ్యంలో ఈ ఇద్దరు అగంతకులు పార్లమెంట్ లో ప్రవేశించడం, వారితో పాటు మరో ఇద్దరిని భద్రతా సంస్థలు పార్లమెంట్ వెలుపల అదుపులోకి తీసుకున్నాయి.

# నంద్యాలలో బిజెపి అసెంబ్లీ కార్యాలయం ప్రారంభం

### నంద్యాల బిజెపి అసెంబ్లీ అభ్యర్థిగా "అభిరుచి మదు."





విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 14-రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలో వచ్చాక అభివృధి శూన్యమని ,అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని బిజెపి జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ బైరెడ్డి శబరి పేర్కొన్నారు. గురువారం నంద్యాలలో గవర్నమెంట్ ఆసుపత్రి ఎదుట నంద్యాల అసెంబ్లీ స్థాయి భారతీయ జనతా పార్టీ నూతన కార్యాలయం ను నంద్యాల అసెంబ్లీ బిజెపి కన్వీనర్ అభిరుచి మదు,నంద్యాల జిల్లా ఇంఛార్జి రమేష్ నాయుడు,జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ బైరెడ్డి శబరి రిబ్బన్ కట్ చేసి కార్యలయం ప్రారంభించారు. నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బిజెపి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షురాలు రాకతో ఊరేగింపు గా పార్టీ కార్యాలయం వరకు డప్పులు,తప్పెట్లు, పూల వర్షంలో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో బైరెడ్డి శబరి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలో వచ్చాక అభివృధి శూన్యమని,అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రజలకు ఈతకాయలు ఇచ్చి తాటికాయలు లాగేసుకున్న చందంగా మారిందన్నారు .వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని అన్ని నియోజకవర్గాల్లో అసెంబ్లీ బరిలో బిజెపి అభ్యర్థులు నిలబడతారు అన్నారు. 37 మండలాల్లో 36 మండలాల్లో బూత్ , మోర్చా కమిటీలు పూర్తి అయ్యాయని అన్నారు. ఒకొక్క బూత్ కమిటీలో 11 మంది సభ్యులను ఏర్పాటుచేసి పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లో బిజెపి పార్టీ బలోపేతానికి కృషిచేస్తామని అన్నారు. నంద్యాల బిజెపి అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మదు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర బిజెపి పార్టీ ఆదేశాల మేరకు నంద్యాల నియోజకవర్గం కార్యాలయం ఏర్పాటు చేశామని అన్నారు. నంద్యాల అసెంబ్లీ కన్వీనర్ గా పార్టీ నియమించింది అన్నారు. వచ్చే ఎన్నికల్లో బిజెపి నంద్యాల అసెంబ్లీ అభ్యర్థి గా పోటీలో ఉన్నానని అన్నారు. పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లో బూత్ కమిటీలను బలోపేతం చేసేందుకు ప్రణాళిక రూపొందించామని అన్నారు. ప్రజల పక్షాన పోరాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం పై పోరాటాలు,కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ప్రజల్లోకి తీసుకొని వెళతానని అన్నారు. ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కశె ట్టీ కృష్ణ మూర్తి,చంద్రశేఖర్, మేడా మురలీధర్,డాక్టర్ ఇంటి ఆదినారాయణ, తూము శివారెడ్డి,నిమ్మకాయల సుధాకర్, బ్రహ్మం,ముక్తియర్ బాషా,రాధాకృష్ణ,లక్ష్మి కాంతారెడ్డి,ఉపేంద్ర నాథ రెడ్డి,రాష్ట్ర మహిళా కార్యదర్శి శ్రీ లక్ష్మి,స్వాతి,చెన్నమ్మ,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ల కోసం అయితే రోడ్ల మీదికి వస్తారు...

### మహిళలు సమస్యలు పై రోడ్ల మీద రాకూడదా.....?





విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- డిసెంబర్ 14 డోన్ పట్టణంలో ఏపీ అంగన్వాడీ వర్కర్స్, వెల్ఫేర్స్ మహిళలు చేస్తున్న నిరవధిక సమ్మె కు మద్దతు తెలిపిన డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి మరియు రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి వలసల రామకృష్ణ సమ్మెకు మద్దతు తెలిపారు ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ...అంగన్వాడీ వర్కర్స్, వెల్ఫేర్స్ మహిళలకు గత ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఆర్థికమంత్రి బుగ్గనకు అంగన్వాడీ వర్కర్స్ మహిళలు వారి వినతి పత్రంను ఇవ్వడానికి పోతే పెళ్లి పత్రికల మాదిరి ఎక్కడ పడితే అక్కడ ఇవ్వోదండి అంటూ మహిళలతో అహంకారంగా మాట్లాడటం సబబు కాదని , ఓట్లు అడగటానికి రోడ్ల మీదికి వస్తారు కానీ మహిళలు వారి సమస్యలు రోడ్ల మీద చెబితే తప్పా... అని ప్రశ్నించారు. అంగన్వాడీ వర్కర్స్ వెల్ఫేర్స్ మహిళలు చేస్తున్నా పోరాటాలకు తెలుగుదేశంపార్టీ అండాగ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఆర్. ఈ. రాఘవేంద్ర, డోన్ పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు, ప్యాపిలి మండలం టిడిపి అధ్యక్షులు గండికోట రామసుబ్బయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీ, మండలం టిడిపి తెలుగుయువత అధ్యక్షులు కాశీ విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు

# అధికార మదంతో సెంటర్ల తాళాలు బద్దలు కొడితే వైసీపీ ప్రభుత్వానికి అంగన్వాడీలు తాళాలు వేస్తారు...





విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- డిసెంబర్ 14 సిఐటియు ఆధ్వర్యంలో జరుగుతున్న అంగన్వాడీల రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మె డోన్ పట్టణంలో గురువారం మూడవ రోజు కొనసాగింది. సిఐటియు నాయకులు జిల్లా కార్యదర్శి టి. శివరాం,ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు జి. శేబారాణి,సిఐటియు పట్టణ,మండల అధ్యక్షులు లక్ష్మీశ్రీకాంత్,పి. రామాంజనేయులు,అంగన్వాడీ యూనియన్ నాయకురాళ్లు సులోచన,రహమద్బి,సుమలతవరలక్ష్మి,రామేశ్వరి అంగన్ వాడీ కార్యకర్తలు,ఆయాలు పాల్గొని స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట టెంటు లో వినూత్న రీతిలో మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ డోన్ నియోజకవర్గ ఇన్చార్జి ధర్మవరం సుబ్బారెడ్డి,రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణ, బీసీ సెల్ నంద్యాల పార్లమెంట్ అధ్యక్షులు ప్రజా వైద్యశాల మల్లికార్జున,డోన్ పట్టణ అధ్యక్షులు సీఎం. శ్రీనివాసులు, కార్యదర్శి రఫీ,జిల్లా కార్యదర్శి అబ్బిరెడ్డిపల్లి గోవిందు, ప్యాపిలి మండల అధ్యక్షులు రామసుబ్బయ్య,కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి రాజ్ కుమార్, కాజా హుస్సేన్ దీక్షా శిబిరాన్ని సందర్శించి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భవతులు,బాలింతలు,సున్నా నుండి 6 సంవత్సరాల లోపు పిల్లలకు అంగన్వాడీ వర్కర్లు,మినీ వర్కర్లు,హెల్పర్లు అనేక సేవలందిస్తున్నా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతనాలు కూడా చెల్లించడం లేదన్నారు. నిరంతరం నిత్యావసర సరుకుల ధరలు, పెట్రోల్,డీజల్,గ్యాస్,ఆర్టీసీ,రైల్వే ధరలు పెరుగుతున్నాయని వేతనాలు మాత్రం పెరగడం లేదన్నారు. అంగన్వాడీ వర్కర్లు,మినీ వర్కర్లు,హెల్పర్లు ప్రస్తుతం ఇస్తున్న గౌరవ వేతనాలతో జీవనం గడపడం కష్టంగా ఉందన్నారు. అంతే కాకుండా అంగన్వాడి సెంటర్ల నిర్వహణకు సంబంధించిన బిల్లులన్నీ సకాలంలో చెల్లించక తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు. తెలంగాణా కంటే రూ. 1000/-లు ఎక్కువ వేతనం ఇస్తానని చెప్పిన ముఖ్యమంత్రి హామి నెరవేరలేదని 2022 లోనే సుప్రీంకోర్టు గ్రాట్యూటీ అమలు చెయ్యాలని తీర్పునిచ్చిందని మన రాష్ట్రంలో మాత్రం అమలు చెయ్యటం లేదన్నారు. రిటైర్డ్ అయిన సందర్భంలో నామినల్ మొత్తం ఇవ్వటం వలన ఒంటరి మహిళలు కుటుంబ ఆధరణ లేని వాళ్ళు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. గత 46 సం?ల నుండి పనిచేస్తున్న అంగన్వాడీలు కనీసం సర్వీసులో ఉండి చనిపోతే మట్టి ఖర్చులు కూడా ఇవ్వటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందరికీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కూడా అమలు చెయ్యటంలేదన్నారు. అంగన్వాడీ సెంటర్ల నిర్వహణకు వివిధ రకాల యాప్ల తెచ్చారని ఫోన్లు పనిచేయక,ట్రైనింగ్ ఇవ్వక, ఏజెన్సీ,మారు మూల ప్రాంతాల్లో నెట్ సిగ్నల్స్ లేక అంగన్వాడీలు మానసిక వత్తిళ్లకు గురి అవుతున్నారని ఈ పరిస్థితుల్లో అంగన్వాడీలు నాలుగున్నర సంవత్సరాలుగా అనేక రకాలుగా ఆందోళనా కార్యక్రమాలు నిర్వహించినా సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. అందుకే గత్యంతరం లేని పరిస్థితులలో సమ్మె అనివార్యమైందని సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సమ్మె కొనసాగుతుందని కనుక సమ్మె వల్ల కలిగే అసౌకర్యాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. దీక్షా శిబిరం ముందు రాష్ట్ర ఆర్థిక శాఖ మాత్యులు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేయడం జరిగింది.

# కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి....

విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- డిసెంబర్14 అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటీయూసీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ కి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా కన్వీనర్ ఆర్ సుగుణమ్మ కోకన్వీనర్ జులేఖ ఏఐటీయూసీ డోన్ నియోజకవర్గం కార్యదర్శి అబ్బాస్ డిమాండ్ చేశారు. స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం ముందు మూడవరోజు నిరవధిక సమ్మె కొనసాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి టీచర్లను ఆయాలను అనేక యాప్స్ ద్వారా ఇబ్బందుల గురి చేస్తూ మానసిక ఇబ్బందుల గురి చేస్తున్నారని వారన్నారు ప్రధానంగా కనీస వేతనం పెంచకుండా పెట్టి చాకిరి చేపించుకోవడం దారుణమని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు న్యాయమైన వేతనం 26000 ఇచ్చేంత వరకు పోరాటం కొనసాగిస్తామని వారు హెచ్చరించారు ఎఫ్ ఆర్ ఎస్ యాప్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమ్మెకు టిడిపి నాయకులమద్దతు:టిడిపి డోన్ నియోజకవర్గ ఇన్ చార్జ్ ధర్మవరం సుబ్బారెడ్డి టిడిపి కార్యదర్శి వలసల రామకృష్ణ తదితరులు మద్దతు పలికారు. ఈ కార్యక్రమానికి మద్దతు : సిపిఐ మండల సహాయ కార్యదర్శులు వరదరాజులు హుస్సేన్ పీరా పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ఆశలు ఫలించేనా

విజయవాడ, డిసెంబర్ 14,తెలంగాణ ఎన్నికలు ముగిశాయి. అక్కడ ప్రభుత్వం మారింది. అక్కడ పాలనా, అక్కడి రాజకీయాలు భిన్నంగా మారిపోయాయి. ఇప్పుడు అందరి దృష్టి ఏపీపై పడింది. ఏపీలో ఎవరు గెలుస్తారన్న అంచనాలు ఎవరికి వారు వేసుకుంటున్నారు కానీ.. ఎవరూ ఊహించని విధంగా ఈ సారి కాంగ్రెస్ పార్టీ ఓ ప్రయోగం చేయబోతోందని జోరుగా ప్రచారం జరుగుతోంది. తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాలని అడగడం ప్రారభించారు. అదే సమయంలో తాము వస్తే ఏపీకి ప్రత్యేకహోదా ఖాయమని రాహుల్ గాంధీ గతంలోనే ప్రకటించారు. కానీ కాంగ్రెస్ రావాలంటే పార్టీని నడిపించేవారు కావాలి. అలాంటి నేత కొరత షర్మిల తీర్చే అవకాశం ఉందని జోరుగా ప్రచారం జరుగుతోంది. తెలంగాణలో లభించిన విజయంతో కాంగ్రెస్ పార్టీకి దక్షిణాదిలో మరింత ఊపు వచ్చింది. బీజేపీ చేతిలో ఉన్న కర్ణాటక రాష్ట్రాన్ని పోగొట్టుకుంటే... అసాధ్యమనుకున్న విజయాన్ని కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో సాధించింది. ఇప్పుడు ఆ పార్టీ ఆంధ్రప్రదేశ్ మీద దృష్టి పెట్టే అవకాశం ఉంది. ఎందుకంటే.. ఎక్కడైతే పోగొట్టుకున్నారో అక్కడే వెదుక్కునే వెసులుబాటు వెతుక్కుంటూ షర్మిల రూపంలో వచ్చింది మరి. వైఎస్ కుమారుడు జగన్మోహన్ రెడ్డి సొంత పార్టీ పెట్టుకోవడం వల్ల కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంక్ మొత్తం ఆ పార్టీ వైపు మళ్లింది. ఇప్పుడు షర్మిల ద్వారా ఆ ఓటు బ్యాంక్ ను కాంగ్రెస్ వైపు రప్పించుకోవాలన్న ప్రణాళిక కాంగ్రెస్ అమలు చేస్తోందన్న అభఇప్రాయం వినిపిస్తోంది. వైఎస్ కుటుంబానికి అత్యంత సన్నిహితుడు అయిన కేవీపీ రామచంద్రరావు ఇప్పటికీ కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నారు. ఆయన అంతర్గత సంభాషణల్లో షర్మిల ఏపీలో కాంగ్రెస్ సారధ్యం వహిస్తున్నారని చెబుతున్నారు. ప్రస్తుత పీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు షర్మిల ఏపీలోపార్టీ బాధ్యతలు చేపడతారని చెబుతున్నారు. మాజీ ఎంపీ చింతామోహన్ కూడా అదే చెబుతున్నారు. అయితే షర్మిల ఇప్పటికీ కాంగ్రెస్ లో లేరు. అన్న జగన్మోహన్ రెడ్డితో విబేధాలు వచ్చాయో... లేక రాజకీయ వ్యూహమో కానీ షర్మిల తెలంగాణ రాజకీయాల్లో అదృష్టం పరీక్షించుకోవాలనుకున్నారు. మూడు వేల కిలోమీటర్లకుపైగా పాదయాత్ర చేశారు. కానీ ప్రయోజనం లేకపోయింది. తెలంగాణ ప్రజలు ఓన్ చేసుకోలేకపోయారు. అందుకే వ్యూహాత్మకంగా కాంగ్రెస్ పార్టీలో విలీనమవ్వాలనుకున్నారు. కానీ ఆమె చేరిక బీఆర్ఎస్ కు ఆయుధం ఇచ్చినట్లుగా అవుతుందని చెప్పి రేవంత్ రెడ్డి అడ్డుకున్నారని అంటారు. అందుకే రేవంత్ పై షర్మిల విమర్శలు కూడా చేశారు. ఇప్పుడు తెలంగాణలో కాంగ్రెస్ రాజకీయం అంతా రేవంత్ చుట్టే తిరుగుతోంది. అంటే షర్మిలకు తెలంగాణ రాజకీయాల్లోకి నో ఎంట్రీ అన్నమాటే. షర్మిల రాజకీయ భవిష్యత్ ను సీరియస్ గా తీసుకుంటే ఆమె కాంగ్రెస్ పార్టీలో విలీనమయి..



ఏపీ లో రాజకీయం చేయడం ఒక్కటే మార్గం. రేవంత్ రెడ్డి కూడా గతంలో అదే చెప్పారు. షర్మిలను విలీనం చేసుకోవచ్చు కానీ.. ఆమె తన సొంత రాష్ట్రంలో రాజకీయం చేయాలని తాము కూడా సపోర్ట్ చేస్తామని ప్రకటించారు. షర్మిల సొంత రాష్ట్రం అంటే ఏపీనే. ఎలా చూసినా ఇప్పుడు షర్మిల ముందు ఉన్న ఒకే ఒక్క ఆప్షన్ ఏపీ రాజకీయాల్లో అడుగు పెట్టడమే. ఏపీ పీసీసీ చీఫ్ గా బాధ్యతలు తీసుకుంటే.. కాంగ్రెస్ పార్టీ క్యాడర్ కొంత మేరకు వెనక్కి వచ్చే అవకాశం ఉంది. ఏపీలో కాంగ్రెస్ పార్టీకి సరైన నేత లేకపోవడం వల్లనే క్యాడర్ అంతా జగన్మోహన్ రెడ్డిపార్టీ వైసీపీతో వెళ్లిపోయారు. రాష్ట్ర విభజన వల్లనే ఏపీలో కాంగ్రెస్ చతికిలపడిందని కొంత మంది చెబుతారు.. కానీ జగన్ మోహన్ రెడ్డి సొంత పార్టీ పెట్టుకోవడం వల్లనే కాంగ్రెస్ భూస్థాపితమయిందనేది నిజమని భావిస్తారు. ఇప్పుడు వైఎస్ వారసురాలే మళ్లీ కాంగ్రెస్ పార్టీకి నాయకత్వం వహించాడానికి వస్తే.. కాంగ్రెస్ క్యాడర్ వెనక్కి వచ్చే అవకాశం ఉంది. ఈ విషయాలపై స్పష్టమైన అవగాహనతో ఉన్న హైకమాండ్ షర్మిలతో ఇప్పటికే చర్చించిందని అంటున్నారు. . షర్మిలను ఏపీ పీసీసీ చీఫ్ ను చేసి ప్రత్యేక హోదా నినాదంతో ప్రచారం చేద్దామని.. అరూట్ మ్యాప్ రెడీ చేసుకున్నారం టున్నారు. షర్మిలకు రాజకీయంగా బలం అందించడానికి కర్ణాటక నుంచి రాజ్యసభకు పంపుతామని కూడా హామీ ఇచ్చారంటున్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఈ విషయంలో తాను షర్మిలకు పూర్తి మద్దతు ఇస్తానని హామీ ఇచ్చినట్లుగా ప్రచారం జరుగుతోంది.షర్మిల ఏపీ పీసీసీ చీఫ్ అయితే ఇప్పటికిప్పుడు అద్భుతాలే జరుగుతాయని కాంగ్రెస్ పార్టీ కూడా అనుకునే అవకాశం లేదు. కానీ కాంగ్రెస్ బలపడుతుంది. అధికారంలోకి రాకపోవచ్చు కానీ.. పూర్వ వైభవం దిశగా మొదటి అడుగు పడుతుంది. అది జగన్మోహన్ రెడ్డికి సంకటంగా మారుతుందన్న అభిప్రాయం ఉంది. ఈ సారి ఎన్నికల్లో భారీగా మార్పులు చేర్పులతో ప్రయోగాలు చేస్తున్నారు. ఆదరణ దక్కని నేతలంతా కాంగ్రెస్ లో చేరే అవకాశాలు ఉన్నాయని కూడా భావిస్తున్నారు. ఏపీకి ప్రత్యేకహోదా నినాదంతో కాంగ్రెస్ .. షర్మిల నాయకత్వంలో ఏపీలో అడుగు పెడితే రాజకీయాల్లో కీలక మార్పులు చే?కుంటున్నాయి. రాజకీయాల్లో పోయిన చోటే వెదుక్కుంటున్నట్లుగా కాంగ్రెస్ పార్టీకి అవకాశం లభిస్తుంది. మరి షర్మిల రెడీ అవుతారా అన్నదానిపై ఇప్పటికీ క్లారిటీ రాలేదు.వైపు జగన్, షర్మిల మధ్య రాజీ కుదిరిందని.. షర్మిల ఏపీ రాజకీయాల్లోకి రాకపోచ్చని మరో ప్రచారం కూడా జరుగుతోంది. కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ జగన్, షర్మిలలతో మాట్లాడి వారి మధ్య ఉన్న ఆస్తుల పంచాయతీని సెటిల్ చేశారని అంటున్నారు. షర్మిల ఏపీ రాజకీయాల్లోకి వస్తే వైసీపీకి నష్టం జరుగుతుందన్న ఉద్దేశంతో.. వివాదాన్ని పరిష్కరించుకునేందుకు జగన్ అంగీకరించారని అంటున్నారు.

## హెచ్ఐవి మందులు ప్రభుత్వ ఆసుపత్రిలోఅందుబాటు...



విభారె న్యూస్ డోన్ మాప్రతినిధి :- డిసెంబర్ 14 ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ వారి ఆదేశాల ప్రకారం షేర్ ఇండియా సహకారంతో డోన్ ప్రభుత్వ ఆసుపత్రి నందు డాక్టర్ హనీఫ్ ఆధ్వర్యంలో హెచ్ఐవి బాధితులకు ఇవ్వవలసిన మందుల పై ఆసుపత్రి సిబ్బందికి గురువారం, శుక్రవారం రెండు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగునన్నారు. ఈ సందర్భంగా గురువారం డోన్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ హెచ్ఐవి తో జీవిస్తున్న వారికి ఉచితంగా మందులు ఇక్కడే ఇవ్వడం జరుగుతుందని హెచ్ఐవి వ్యాధిగ్రస్తులు కర్నూల్ కి వెళ్లాల్సిన అవసరం లేదని తెలపడం జరిగింది. హెచ్ఐవి బాధితులు మందులతో పాటు సరైన ఆహారం తీసుకోవడం వల్ల వారు ఆరోగ్యవంతులుగా ఉంటారని సూచించారు. ఈ శిక్షణా శిబిరంలో హెచ్ఐవి టెస్టింగ్ ఎలా చేయడం, కౌన్సిలింగ్ ఎలా ఇవ్వడం, వారి వ్యక్తిగత వివరాలు ఎలా భద్రపరచాలి, వ్యాధిగ్రస్తులు వాడవలసిన మందులు, ఎలాంటి పరీక్షలు చేపించుకోవాలి తదితర విషయాలపై ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ శశి కుమార్ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ ఆలీ హైదర్, సంస్థ సీనియర్ ఆఫీసర్ డాక్టర్ నవీన్ కుమార్ రెడ్డి, ప్రభు, నలిని లు, ఏ ఆర్ టి డాక్టర్ రాధిక, స్టాఫ్ నర్స్, ఆసుపత్రి సిబ్బంది మరియు హాండ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ పొదుపు - సామాజిక బాధ్యత



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 14-. సోమవారం జాయింట్ కలెక్టర్ గారి ఛాంబర్ లో " ఇంధన పరిరక్షణ - చిట్కాలు " అను కరపత్రికను జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి , డిఆర్ఓ బి. పుల్లయ్య , ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కెవివి. రమణారెడ్డి , డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వై. ఆంతోనిరాజు , అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు వి. రవికుమార్ , జి రామయ్య విడుదల చేశారు. వారు మాట్లాడుతూ అవసరం లేనప్పుడు తప్పనిసరిగా లైట్లు ఫ్యాన్లు ఆఫ్ చేయాలని, పగటిపూట వీలైనంతవరకు కిటికీలు తెరిచి ఉంచడం వల్ల లైట్లు ఫ్యాన్లు వాడకం తగ్గించవచ్చని, మన ఆదా చేసే విద్యుత్తు - శక్తి ఒక రైతుకు లేదా ఒక కర్మాగారా నీకు ఉపయోగపడే అవకాశం ఉందని, తక్కువ బట్టలు ఉన్నప్పుడు వాషింగ్ మిషన్ వాడరాదని, సాధ్యమైనంత వరకు ప్రతి ఒక్క వినియోగదారుడు విద్యుత్ ను ఎంత పొదుపుగా వాడితే భవిష్యత్తులో ఇందన ఏమైనా పొదుపు చేసినవారమై ముందు తరాల వారికి ఎంతగానో లాభం చేకూర్చిన వారం అవుతామని విద్యుత్ పొదుపు - సామాజిక బాధ్యత అనే నినాదంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంధన పరిరక్షణ మిషన్ ఇంధన శాఖ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ కరపత్రికను విడుదల చేసారు . .

## జనవరి 1 నుంచి సురక్ష ఫేజ్ 2

తిరుపతి, డిసెంబర్ 14, రాష్ట్రంలో జనవరి 1 నుంచి ఫేజ్ -2 జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ప్రతి మండలంలో గ్రామ సంచివాలయ పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. అర్బన్ ప్రాంతంలో వచ్చే సరికి వారంలో ఒక వార్డులో ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. జిల్లాలో సగం మండలాల్లో మంగళవారం, మిగిలిన సగం మండలాల్లో శుక్రవారం ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.అర్బన్ ప్రాంతాలో ప్రతి బుధవారం ఆరోగ్య సురక్ష కింద వైద్యం అందించనున్నారు, ఉద్దానం ప్రాంతంలో కిడ్నీ రోగులకు అందుతున్న వైద్య సేవలు మిగిలిన ప్రాంతాల వాళ్లకు కూడా సేవలు అందించాలని నిర్ణయించారు. స్కీనింగ్, మందులు , చికిత్స తదితర అంశాల్లో కిడ్నీ రోగులకు అండగా నిలవనున్నార. డయాలసిస్ రోగులు వాడుతున్న మందులు విలేజ్ హెల్త్ క్లినిక్స్ అందుబాటులోకి తీసుకురానున్నారు. ఫ్యామిలీ డాక్టర్ కన్సెప్ట్తో ఈ కార్యక్రమాన్ని అనుసంధానం చేయనున్నారు.

## చెమటోడుస్తున్న కోమటిరెడ్డి



నెల్లూరు, డిసెంబర్ 14, నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి ఈసారి విజయం అత్యంత కీలకంగా మారింది. వైసీపీని వదిలి, జగన్ ని ఎదిరించి ఆయన బయటకొచ్చారు, టీడీపీలో చేరి సైకిల్ గుర్తుపై పోటీ చేయబోతున్నారు. ఇన్నాళ్లూ జగన్ ని చూసి కోటంరెడ్డికి ఓట్లు వేశారా, లేక కోటంరెడ్డి సొంత బలం, బలగం జగన్ కి అండగా నిలబడిందా అనే విషయం ఈ ఎన్నికలతో తేలిపోతుంది. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో వరుసగా రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన కోటంరెడ్డి.. ఈసారి హ్యాట్రిక్ కోసం ఎదురు చూస్తున్నారు. వైసీపీలో ఉంటే ఆయన విజయం నల్లేరుపై నడక అని చెప్పుకోవాలి, కానీ ఈసారి ఆయన టీడీపీ టికెట్ పై పోటీ చేస్తుండటంతో మొగ్గు ఎటువైపో ఊహించలేని పరిస్థితి.అధికార పార్టీలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా కూడా కోటంరెడ్డి నిత్యం ప్రజల్లోనే ఉంటారనే ఇమేజ్ ఉంది. దానికి అనుగుణంగానే ఆయన పార్టీ మారినా కూడా ప్రజలతోనే ఉంటున్నారు. ఆయన సోదరుడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కూడా నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. ఈ సారి అన్నదమ్ములిద్దరూ రూరల్ లో టీడీపీ జెండా ఎగరేయాలనుకుంటున్నారు. ఇప్పుడు కోటంరెడ్డి బ్రదర్స్ కి కుటుంబం కూడా తోడయింది. కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సతీమణి, వారి కుమార్తెలిద్దరూ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం, కొత్తవెల్లంటి గ్రామంలో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి భార్య కోటంరెడ్డి సుజిత, కుమార్తెలు లక్ష్మీ హైందవి, సాయి వైష్ణవి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని, ప్రతి ఇంటికి వెళ్లి అభ్యర్థించారు. గతంలో వైసీపీ గడప గడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమానికి ముందే కోటంరెడ్డి తన నియోజకవర్గంలో ఇంటింటికీ వెళ్లేవారు. ఆయన ప్రజా బాట అప్పట్లో బాగా ఫేమస్. ఆ కార్యక్రమం చూసే.. సీఎం జగన్ గడప గడపకు అనే కార్యక్రమాన్ని రూపొందించారని అంటారు. టీడీపీలోకి వచ్చిన తర్వాత కూడా కోటంరెడ్డి ప్రతి ఇంటికీ వెళున్నారు. గత నెల 25న ఆయన.. ఒక్కడినే ఒంటరిగా అనే కార్యక్రమం చేపట్టారు. 33 రోజులపాటు లక్ష మందితో ఒంటరిగా తాను సమావేశం అవుతానని, ప్రతి ఒక్కరినీ పలకరిస్తానని, వారి కష్టసుఖాలు తెలుసుకుంటానని చెప్పారు కోటంరెడ్డి. తుఫాన్ వల్ల కాస్త గ్యాప్ వచ్చినా.. ఇప్పుడు తిరిగి ఆ కార్యక్రమం మొదలు పెట్టారు. ఆయనతో కాకుండా విడిగా కుటుంబ సభ్యులు కూడా ఇంటింకటికీ వెళ్తున్నారు. టీడీపీ కరపత్రాలను పంచుతూ శ్రీధర్ రెడ్డికి అండగా నిలవాలని ప్రజల్ని కోరుతున్నారు. నెల్లూరు రూరల్ లో ఈసారి ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి వైసీపీ తరపున పోటీ చేస్తారని అంటున్నారు. ఆయన్ను సీఎం జగన్ ఇన్ చార్జ్ గా కూడా నియమించారు. ఆదాల కూడా రూరల్ లో పార్టీ వ్యవహారాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. ఆయన ఆర్థికంగా బలమైన నేత కావడంతో కోటంరెడ్డి గెలుపు ఈసారి అంత ఈజీకాదేమో నని కొంతమంది అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వంపై వ్యతిరేకత తీవ్ర స్థాయిలో ఉంటే మాత్రం రూరల్ లో కోటంరెడ్డి గెలుపు సునాయాసంగా మారుతుంది. తేలిపోవడంతో కోటంరెడ్డి కూడా ఈ ఎన్నికలను అంత ఈజీగా తీసుకునేలా లేరు.

ఇప్పటినుంచే ఆయన ఓ ప్లాన్ ప్రకారం రూరల్ లో ప్రతి గడప టచ్ చేస్తున్నారు. ప్రతి ఇంటికీ వెళ్తున్నారు. తన తోపాటు తన కుటుంబ సభ్యులను కూడా ప్రచారంలో దింపారు.

## సంక్రాంతి తర్వాతే క్వాష్ తీర్పు


విజయవాడ, డిసెంబర్ 14, చంద్రబాబు క్వాష్ పిటిషన్ పై తీర్పు ఇప్పట్లో వచ్చేటట్టు కనిపించడం లేదు. మిగతా కేసుల విషయంలో అత్యున్నత న్యాయస్థానం తీర్పులే దీనిని తెలియజేస్తున్నాయి. అవినీతి కేసుల్లో చంద్రబాబు అరెస్ట్ అయిన సంగతి తెలిసిందే. 52 రోజుల పాటు రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న చంద్రబాబుకు.. సుదీర్ఘ విరామం తర్వాత బెయిల్ లభించింది. అయితే తన కేసుల విషయంలో నిబంధనలు పాటించలేదని.. గవర్నర్ అనుమతి తీసుకోలేదని.. అందుకే ఆ కేసులను కొట్టివేయాలని కోరుతూ సుప్రీంకోర్టులో చంద్రబాబు క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై సుదీర్ఘ వాదనలు కొనసాగాయి. తీర్పు రిజర్వ్ అయింది. కానీ ఇంతవరకు తీర్పు వెల్లడించలేదు.అటు మిగతా కేసుల విచారణను సైతం అత్యున్నత న్యాయస్థానం వాయిదా వేస్తోంది. తాజాగా ఫైబర్ నెట్ కేసులో చంద్రబాబు దాఖలు చేసుకున్న ముందస్తు బెయిల్ పిటిషన్ పై విచారణను సుప్రీంకోర్టు జనవరి 17వ తేదీకి వాయిదా వేసింది. ఇటీవల ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన చంద్రబాబు పిటిషన్ పై విచారణ కూడా జనవరి 19కి వాయిదా పడింది. ఉంది. అయితే ఈ లెక్కన సంక్రాంతి తర్వాతే అత్యున్నత న్యాయస్థానం క్వాష్ పై తీర్పు వెల్లడించే అవకాశాలు కనిపిస్తున్నాయి.తాజాగా ఫైబర్ నెట్ కేసులు చంద్రబాబు దాఖలు చేసుకున్నా బెయిల్ పిటిషన్ పై విచారణ జరిగింది. అయితే బెయిల్ పై బయటకు వచ్చిన చంద్రబాబు కోర్టు ఆదేశాలను పాటించడం లేదని ఏసీబీ న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై చంద్రబాబు తరుపు లాయర్ సిద్ధార్థ లూథ్ర బలమైన వాదనలు వినిపించారు. ప్రభుత్వం తరఫున వాదించిన అడ్వకేట్ జనరల్ తో పాటు సిఐడి డీజీ పలు నగరాల్లో మీడియా సమావేశాల్లో మాట్లాడి కేసుల వివరాలను, సున్నితమైన అంశాలను బయట పెట్టిన విషయాన్ని గుర్తు చేశారు.ఏకంగా ఆరోపణలు చేసిన వైనాన్ని ప్రస్తావించారు.దీనిపై న్యాయమూర్తి స్పందించారు. ఆ వివరాలను సుప్రీంకోర్టు ముందు ఉంచాలని.. ప్రత్యేకంగా దరఖాస్తు పెట్టుకోవాలని సూచిస్తూ కేసు విచారణను జనవరి 17 వాయిదా వేశారు.తాను దాఖలు చేసుకున్న క్వాష్ పిటిషన్ పై సానుకూల తీర్పు వస్తుందని చంద్రబాబు భావిస్తున్నారు. సుదీర్ఘ వాదనలు కొనసాగిన తర్వాత అక్టోబర్ 18న తీర్పును రిజర్వ్ అయ్యింది. అప్పటినుంచి అదిగో ఇదిగో అంటూ కాలం నడిచింది. కానీ తీర్పు వెల్లడించలేదు. మిగతా కేసుల విచారణ సమయంలో.. చంద్రబాబు దాఖలు చేసుకున్న క్వాష్ పిటిషన్ పై తీర్పు తర్వాతే విచారణ చేపడతామని అత్యున్నత న్యాయస్థానం చెప్పింది. కానీ ప్రతి విచారణలో ఇదే విషయాన్ని చెప్పుకొస్తోంది.

## ఉరుకుంద ఈరన్న నరసింహ దేవస్థాన శాశ్వత అన్నదానమునకు విరాళం.



కౌతాళం మండలం (విభారె న్యూస్ డిసెంబర్ 14) : కౌతాళం మండలం ఉరుకుందలో వెలసిన శ్రీనరసింహ ఈరన్న స్వామి దేవస్థాన శాశ్వత అన్నదానము కొరకు భాపురం వాస్తవ్యులు వీరేష్ ఆచారి మరియు శివకుమార్ ఆచారి 51 వేల రూపాయలు విరాళంగా చెల్లించియున్నారు. దాతలకు దేవస్థాన ఆలయ అధికారులు శ్రీ స్వామి దర్శనం, స్వామి వారి వేష వస్త్రము, లడ్డు ప్రసాదాలు, ఆశీర్వాదాలు కల్పించి బాండు పేపర్, పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన సీనియర్ అసిస్టెంట్ విజయ్ కుమార్ మరియు దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు

## శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో 31 వ రోజు అన్న ప్రసాద వితరణ...



విభారె న్యూస్ డిసెంబర్ 14 ఎమ్మిగనూరు.శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం లో స్వాములకు అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా 31వరోజు 14- 1- 2023 గురువారం దాతలు ఎమ్మిగనూరు వాస్తవ్యుల ు హరి హర ఆశ్రమం కుమ్మరి రంగస్వామి.బండల వెంకటేష్ గురు స్వామి శిష్య బృందం పద్మావతి కుటుంబ సభ్యుల సేవ లక్ష్మీ సప్లయర్స్ శేషయ్య శెట్టి చాకలి తిమ్మప్ప కుమారుల సేవ (కిరణ్ హైబ్రిడ్స్ సీడ్స్) ఎల్లప్ప కుమారుల సేవ (హాలహర్వి గ్రామం) సంజనా పాటిల్ (రాయచూర్) వాస్తవ్యులుఆలయంలో అన్నదానం ఏర్పాటు చేసినారు. వారిని వారి కుటుంబాలకు శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి వారి. కృపా కటాక్షములు ఉండాలని, ఎల్లవేళలా ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని స్వామి వారిని ప్రార్థిస్తూ...ఆలయంలో అన్నదానం పెట్టదలచుకున్న దాతలు కమిటీ వారిని సంప్రదించి తగు తేదీలను నమోదు చేయించుకోగలరు ..అదేవిధంగా అన్నదాన కార్యక్రమం విజయవంతం చేయాలని,స్వామివారి కృపా కటాక్షములు పొందగలరని కోరుతున్నాము..ఇట్లు - ఆలయకమిటీ అవశ్రీశ్రీ 9951801818..

## రవితేజ, శ్రీలేఖల వివాహానికి హాజరైన ఆర్యవైశ్య సంఘ సభ్యులు..



విభారె న్యూస్ డిసెంబర్ 14 ఎమ్మిగనూరు..వివాహ శుభాకాంక్షలుచి. కె. రవితేజ,యు.శ్రీలేఖ లు దంపతులుగా ఒకటైన ఈ శుభ సందర్భంలో ఆర్యవైశ్య సంఘం తరపున వివాహ శుభాకాంక్షలు. ఆర్యవైశ్య సంఘం వారు ఈ నూతన వధూవరులకు ఆశీర్వాద పంచరత్న పత్రాల పటములను అందజేసి వారివురిని ఆశీర్వదించడం జరిగింది. ఈ శుభ సందర్భంలో శ్రీ ఉప్పల శివ సుబ్రమణ్యం శెట్టి శ్రీమతి రాజేశ్వరి( గంగవరం) ఆర్యవైశ్య సంఘానికి 3,116/- లు, వారి వియ్యాంకులు చిప్పిగిరి పట్టణ వాస్తవ్యులు శ్రీమతి కందుకూరి లక్ష్మీ శేష పుల్లమ్మ కీ "శే కందుకూరి ఈరన్న శెట్టి 3,116/-లు విరాళం ఇవ్వడం జరిగినది. మన కుల దేవత శ్రీ వాసవి మాత కృప కటక్షాలతో వీరు ఆయురారోగ్యా లు, అష్టైశ్వర్యాలు, సుఖ సంతోషాలతో పిల్లాపావలతో హాయిగా జీవించాలని మనసారా కోరుకుంటున్నానీ..

## ఉరుకుంద ఈరన్న నరసింహ స్వామి దేవస్థాన రాజగోపుర నిర్మాణానికి లక్ష విరాళం

కౌతాళం మండలం ( విభారె న్యూస్ డిసెంబర్ 14): కౌతాళం మండలం ఉరుకుంద ఈరన్న దేవస్థాన రాజగోపుర నిర్మాణానికి పెద్దకడుబూరు మండలం దొడ్డిమేకల గ్రామ వాస్తవ్యులు బెస్త బుడ్డమ్మ, చిన్న ఉరుకుందు దంపతులు లక్ష నూటపదహారు రూపాయలు విరాళంగా అందజేశారు. దాతలకు దేవస్థాన ఆలయ అధికారులు దాతలకు శ్రీ స్వామివారి దర్శనం, స్వామి వారి వేష వస్త్రము, లడ్డు ప్రసాదాలు, ఆశీర్వాదాలు కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ సెంటరులు మూతపడకుండ చూడండి

## ఇంఛార్జి జిల్లా కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 14-అంగన్వాడీల నిరవధిక సమ్మె సందర్భంగా చంటి పిల్లలు, గర్భిణీలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఇంఛార్జి జిల్లా కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన చాంబర్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అంగన్వాడి కార్యకర్తల ప్రత్యామ్నాయ సేవలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంఛార్జి కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అంగన్వాడి వర్కర్లు మరియు ఆయాలు నిరవధిక సమ్మెలో పాల్గొని ధర్నా చేస్తున్న సందర్భంగా అంగన్వాడి సెంటర్లు మూతపడకుండ చంటి పిల్లలు, గర్భిణీలకు అంగన్వాడీ కార్యకర్తల సేవలు అందించేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని సంబంధిత అధికారులను అదేశించారు. ఇందులో భాగంగా జిల్లాలోని ఎంపీడీవోలు, ఐసిడిఎస్ సిడిపిఓలు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, ఏపీఎం లు, డిప్యూటీ సీఈవో, డి ఆర్ డి ఏ పిడి, మున్సిపల్ కమిషనర్లు, సచివాలయ సిబ్బందికి సంబంధిత అంగన్వాడి సెంటర్లను అనుసంధానం చేసి అంగన్వాడి సెంటర్ల మనుగడకు ఎలాంటి అంతరాయం కలుగకుండా, అంగన్వాడి సేవలు యధాతధంగా జరిగేలా చూడాలని సంబంధిత అధికారులకు జిల్లా ఇంఛార్జి కలెక్టర్ అదేశించారు.జిల్లాలో మెయిన్ అంగన్వాడీ సెంటర్లు 1620, మినీ అంగన్వాడీ సెంటర్లు 43 మొత్తం కలిపి 1663 అంగన్వాడీ సెంటర్లు పనిచేస్తున్నాయని... ఈ సెంటర్లద్వారా చంటి పిల్లలకు పంపిణీ చేసే పౌష్టికాహారము, పాలు, గుడ్లు, బాలామృతం, గర్భవతులకు మరియు బాలింతలకు పంపిణీచేసే బియ్యం, బ్యాల్లు, నూనె, వైయస్సార్ కిట్టు, పాలు మరియు గుడ్లు మొదలగు వాటిని లబ్ధిదారులకు సకాలంలో పంపిణీ చేసేందుకు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని అందుకు పక్కగా ప్రణాళిక తయారు చేసుకొని ఆ మేరకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో వున్నటువంటి అంగన్వాడీ సెంటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గతంలో లాగానే నడిచేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఇంఛార్జి కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి గారు సంబంధిత అధికారులను ఆదేశించారు

# రాష్ట్రంలో తుఫాను కరువు నష్టాలను జాతీయ విపత్తులుగా పరిగణించాలి

## సిపిఐ జిల్లా నాయకుల డిమాండ్




విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 14-రాష్ట్రంలో తుఫాను కరువు నష్టాలను జాతీయ ఇపత్తులుగా పరిగణించాలని నంద్యాల జిల్లాలో డోన్. ప్యాపిలి. కొలిమిగుండ్ల. సంజామల. నందికొట్కూరు. జూపాడు బంగ్లాలతోపాటు గుర్తించిన మండలాలను కరువు మండలాలు ప్రకటించాలని కోరుతూ సిపిఐ నంద్యాల జిల్లా సమితి ఆధ్వర్యంలో గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రైతు సంఘం కోకన్వీనర్ జీ సోమన్న. అధ్యక్షతనతో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్. డిఎస్పిఎస్ జిల్లా కార్యదర్శి ప్రభాకర్. ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి నరసింహులు. ఏఐవైఎఫ్. జిల్లా కార్యదర్శి నాగరాముడు.ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ధనుంజయుడు.ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డిశ్రీనివాసులు.ఏఐటీయూసీ పట్టణఅధ్యక్షుడు భూమని శ్రీనివాసులు.ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి సురేష్. సిపిఐ జిల్లా సమితి సభ్యులు. సామేలు. డిహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు. చెన్నయ్య. చేతి వృత్తుదారుల సమాఖ్య. జిల్లా అధ్యక్షుడు. సుబ్బయ్య. ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు డి. గోకారి.ఆంధ్రప్రదేశ్ మహిళ సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి లక్ష్మీదేవి.. ఇన్సాఫ్ రాష్ట్ర సమితి సభ్యులు. జిలాని భాష. సిపిఐ గోస్పాడు మండల కార్యదర్శి హరినాథ్. ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎర్రి స్వామి. పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రైతులను ఆదుకోవడంలో పూర్తిగా వైఫల్యం చెందుతూ కేవలం గుడారంలో వచ్చిన రైతులను మాత్రమే పరమార్శించడం సరైన పద్ధతి కాదని అన్నారు .రాష్ట్రంలో మించోంగ్ తుఫాన్ వల్ల 15 జిల్లాలలో 25 లక్షల ఎకరాల పంటలు దెబ్బ తినడం పదివేల కోట్ల మీద పంట నష్టం జరిగిందని 9 జిల్లాలలో వర్షాలు లేక అనావృష్టి వల్ల నీరు లేక పంట ఎండిపోవడం జరిగిందన్నారు. నంద్యాల జిల్లాలో 29 మండలాల్లో 16 మండలాలు వర్షాలు రాక పంటలు చేతికి అందక రైతుల ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వచ్చిందని వ్యవసాయ అధికారులు తూతూ మంత్రంగా 6 మండలాలు మాత్రమే కరువు మండలాలు ప్రకటించడం సిగ్గుచేటని విమర్శించారు .

# పేద వారి కోసమే సంక్షేమ పథకాలు - నాగ రత్నమ్మ సచివాలయ కన్వీనర్



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 14-పేద ప్రజల కోసమే సంక్షేమ పథకాలు అని సచివాలయ కన్వీనర్ నాగ రత్నమ్మ పేర్కొన్నారు . గురువారం 41వార్డు యందు ఏర్పాటుచేసిన ఆంధ్రప్రదేశ్ కు జగన్ఎందుకు కావాలంటే (వై ఏపీ నీడ్సజగన్) కార్యక్రమంకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈకార్యక్రమంలో.మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాస్. మున్సిపల్ సీనియర్ అసిస్టెంట్ మద్దిలేటి హజరు అయ్యారు.ముందుగా సచివాలయ కన్వీనర్లుగృహ సారథులు, నాయకులు,కలసి డిబిటి - నాన్ డిబిటి ద్వారా అందిస్తున్న అభివృద్ధి పథకాల అమలు సంబంధించిన డిస్ ప్లే బోర్డును ఆవిష్కరించారు . ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న అందిస్తున్న పాలనా వ్యత్యాసంను వివరిస్తూ మళ్ళీ ఆంధ్రప్రదేశ్ కు జగన్ ఎందుకు కావాలంటే అనే విషయాన్ని వివరించారు . ఈ కార్యక్రమంలో . నోడల్ అధికారి శశాంక్ . సచివాలయ అడ్మిన్ నిహారిక. కన్వీనర్లు, గృహ సారథులు, కార్యకర్తలు, వైయస్సార్ అభిమానులు పాల్గొన్నారు



## ధనుర్మాసం సందర్భంగా ఈ నెల 17 వ తేదీ నుండి వచ్చేనెల 13వ తేదీ వరకు వెంకటేశ్వర స్వామికి విశేష పూజలు..



విభారె న్యూస్ డిసెంబర్ 14 కర్నూలు..కర్నూలు నగర హిందూ బంధువులకు విజ్ఞప్తిస్వస్తిశ్రీ చంద్రమాన శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ధనుర్మాసం 17 -12 2023 ఆదివారం నుండి 14 -01-2024 వరకు ప్రతిరోజు కర్నూలు నగరం ఎన్ అర్ పేట సంకల్ బాగ్ పవిత్ర తుంగభద్ర నది తీరం లో వెలసిన హరిహర క్షేత్రం లోని శ్రీ దేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి వారికి మూల మూర్తులకు, ఉత్సవ మూర్తులకు ఏక కాలం లో ఉదయం 5 గంటల కు పంచామృత అభిషేకం విశేష అర్చనలు జరుపబడును.ఈ కార్యక్రమం లో ప్రత్యక్షంగా పాల్గొన లేని భక్తులు వారి గోత్ర నామాలతో సంకల్పం చెప్పి అభిషేకం నిర్వహించవలెనని నిర్ణయం చేయడం జరిగినది. కావున భక్తాదులు ఈ అవకాశం ఉపయోగించుకొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరు. నగర బ్రాహ్మణ సంఘం ఆలయ కమిటీవివరాములకు:905900099294915266678..

## పారిశుద్ధ్యంపై స్పెషల్ డ్రైవ్ : కమిషనర్ రవి చంద్రా రెడ్డి



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 14-పట్టణంలో పారిశుద్ధ్యంపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ రవి చంద్రా రెడ్డి పేర్కొన్నారు. కమిషనర్ రవి చంద్రా మాట్లాడుతూ పట్టణంలో పారిశుద్ధ్యం మెరుగుపరచడానికి మున్సిపల్ అధికారులు సచివాలయ సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారని తెలిపారు . ప్రతి వార్డులో పారి శుద్ధ్యంపై అధికారులు సచివాలయ సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు . గురువారం పట్టణంలో పలు ప్రాం తాలలో ఉదయం 6గంటల నుంచే వార్డులో తిరుగుతూ శానిటేషన్ పనులను పరిశీలించి సచివాలయ సిబ్బందికి పలు సూచనలిచ్చారు. శానిటేషన్ కార్మికులతో రోడ్లు డ్రైనేజీ లను శుభ్రం చేయిస్తున్నారు. కమిషనర్ వెంట మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అంకి రెడ్డి. . డీఈ మదు కుమార్ . శానిటేషన్ సూపరైజర్ లక్ష్మినారాయణ. శానిటేషన్ ఇన్ స్పెక్టర్ శివ ప్రసాద్ రెడ్డి. సచివాలయ సిబ్బంది ఉన్నారు .

## చనిపోయిన ఎఎసై కుటుంబానికి ఆర్థిక సహాయం జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 14-నంద్యాల జిల్లాలోని ఆళ్లగడ్డ సబ్ డివిజన్ పరిదిలోని సంజాముల పోలీసు స్టేషన్ నందు పనిచేస్తున్న చంద్రగిరి.గంగన్న ఎఎసై అనారోగ్యం తో చనిపోయారు వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా ప్రభుత్వం వారి నుండి విడో ఫండ్ 50,000. వేలు ,ఫ్లాగ్ ఫండ్ 25,000. వేలు మొత్తం 75,000. వేల చెక్కులను నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి చేతుల మీదుగా .గంగన్న భార్య లక్ష్మి నారాయణమ్మ కు గురువారం నంద్యాల జిల్లా పోలీసు కార్యలయం లో అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారి తో పాటు రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు , అడ్మినిస్రేటివే ఆఫీసర్ నిజాముద్దీన్. వీరన్న పాల్గొన్నారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190